VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 100

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 24 ఆగష్టు 2025


## మున్సిపల్ కార్మికులకు రూ. కోటి బీమా

- అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత మున్సిపాలిటీలు
- ప్రతిపక్ష హోదా దక్కని వైసీపీ ఓ విషవృక్షం
- వైసీపీ భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్
- మునిగింది అమరావతి కాదు... వైసీపీ
- దివ్యాంగ పింఛన్లపై అపోహలొద్దు... అర్హులందరికీ ఇస్తాం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- సభలో 10 వైసీపీ కుట్రలను ఏకరువు పెట్టిన ముఖ్యమంత్రి






**పెద్దాపురం,కలంకౌంటర్ :** ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వారి ఆరోగ్యాలను పణంగా పెడుతున్న మున్సిపల్ కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కొత్త వేతన అకౌంట్ల ద్వారా రాష్ట్రంలో పని చేస్తున్న 55,686 మంది కార్మికులకు అదనపు ప్రయోజనం చేకూరుస్తున్నామని చెప్పారు. ప్రమాదవశాత్తూ మ-రణించిన రెగ్యులర్ కార్మికులకు రూ.1 కోటి, ఔట్‌సోర్సింగ్ వర్కర్లకు రూ.20 లక్షల చొప్పున వారి కుటుంబాలకు బీమా సొమ్ము అందజేస్తామని అన్నారు. శాశ్వత వైకల్యం పొందినా ఇంతే మొత్తాన్ని అందిస్తామని ప్రకటించారు. అదేవిధంగా వారి పిల్లలకు రూ. 8 లక్షల వరకు విద్యా సాయం చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వైద్య విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ప్రసంగించారు.

**పరిసరాల శుభ్రత... అందరి బాధ్యత..** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో సీఎం మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందే కానీ చెత్తను తొలగించలేదు. 85 లక్షల మెట్రిక్

- 2లో

## సత్తెనపల్లి లో ఎం ఎల్ ఏ ఆవిష్కరణ




**సత్తెనపల్లి,కలంకౌంటర్ :** ఎం ఎల్ ఏ కన్నా లక్ష్మీ నారాయణ కలంకౌంటర్ దినపత్రిక వినాయక చవితి వ్రత కల్పం బుక్స్ ఆవిష్కరించారు.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ విశాఖపట్నం క్యాంపు కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు అధ్యక్షుతన సమన్వయక ర్తలు, ఎమ్మెల్సీలు,మాజీ ఎమ్మెల్యేలు,కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ విచ్చేసి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా నాటి ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి అడ్డుకున్నారని 2024 ఎన్నికల్లో కూటమిగా ఏర్పడినటువంటి టీడీపీ, బిజెపి, జనసేన పార్టీ నేతలు విశాఖ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మేము అధికారంలోకి వస్తే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా చూస్తామని ప్రగల్బాలు పలికి నేడు అధికారంలోకి రాగానే ప్రైవేటీకరణకు ముందడుగు వేస్తు స్టీల్ ప్లాంట్ కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్న కూటమి ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ.. కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీ నాయకులను, కార్మిక యూనియన్ నాయకులను, స్టీల్ ప్లాంట్ నిర్వాసితులుతో కలిసి త్వరలో కార్యచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ , మొల్లి అప్ప రావు , తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి , కుంభ రవి బాబు, మాజీ శాసన సభ్యుల తైనాల విజయ కుమార్ , తిప్పల గురుమూర్తి రెడ్డి , చింతలపూడి వెంకట రామయ్య, మాజీ మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్ మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ , పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి , పార్టీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు , పార్టీ ముఖ్య నాయుకులు పి.వి.ఎస్.ఎం రాజు (ఉడా రవి) , రొంగాలి జగ్గన్నాథం , ఉరుకుటి అప్పారావు, జహీర్ ఆహ్మద్, ఫరూక్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు, కార్పొరేటర్లు అక్కరమణి పద్మ - రాము నాయుడు, దౌలపల్లి ఏడుకొండల రావు, కోరుకొండ వెంకట రత్న స్వాతి దాస్, అక్కరమని రోహిణి, కటారి అనిల్ కుమార్, మొల్లి లక్ష్మి, నక్కిల లక్ష్మి , సాది పద్మారెడ్డి, పల్లా అప్పల కొండ, బిపిన్ కుమార్ జైన్, తోట పద్మావతి, చెన్న జానకి రామ్, గుండాపు నాగేశ్వరరావు, కోడిగుడ్ల పూర్ణిమ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకట రమణ , బర్కత్ అలీ, కె.వి. శశికళ, గులిగిందల లావణ్య, పి.వి. సురేష్, బల్లా లక్ష్మణ్, మహమ్మద్ ఇమ్రాన్, గుడివాడ సాయి అనూష లతీష్, ఉరుకూటి రామచంద్రరావు (చందు) , కో ఆప్షన్ సభ్యులు ఎం.డి షరీఫ్, ఫాతిమా రాణి, సేనాపతి అప్పారావు, మువ్వల సురేష్, పళ్ళ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

VAARAHI
SILKS
Threads of Luxury, Woven with love...



Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON INSTAGRAM FACEBOOK



## సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలి: పవన్ కళ్యాణ్

- సీపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత
- సురవరం మృతిపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విచారం
- సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



**అమరావతి,కలంకౌంటర్ :** సీపీఐ సీనియర్ నేత, మాజీ పార్లమెంట్ సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి గత రాత్రి కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆయన మృతి పట్ల జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పందిస్తూ, సుధాకర్ రెడ్డి సేవలను గుర్తుచేసుకున్నారు. విద్యార్థి దశ నుంచే పోరాట పంథాను ఎంచుకున్న ఆయన, చివరి వరకు ప్రజల కోసమే పనిచేశారని కొనియాడారు. ముఖ్యంగా రైతులు, కార్మికుల సమస్యలపై ఆయన బలంగా గళం వినిపించారని వివరించారు. లోక్ సభ సభ్యుడిగా దేశానికి, తన ప్రాంతానికి విశేష సేవలందించారని పేర్కొన్నారు. నల్గొండ ప్రాంతంలో ఫ్లోరోసిస్ మహమ్మారి, సాగునీటి కొరత, కరవు పరిస్థితులపై సుధాకర్ రెడ్డి చేసిన పోరాటాలు చిరస్మరణీయమని పవన్ కళ్యాణ్ అన్నారు. మూడు పర్యాయాలు సీపీఐ జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అభిప్రాయపడ్డారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని, ఆయన కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఒకేసారి మూడు ఉద్యోగాలు.... ప్రగతి లో కోచింగ్



**గోకవరం (తూర్పు గోదావరి జిల్లా),కలంకౌంటర్ :** గోకవరం మండలం రంప ఎర్రం పాలెం గ్రామానికి చెందిన ఉంగరాల మణికంఠ చంద్రశేఖర్ ఈరోజు విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో టి జి టి, ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ పోసు ్టలకు అర్హత సాధించడం జరిగింది. 2018లో జరిగిన డీఎస్సీలో మణికంఠ చంద్రశేఖర్ మొదటిసారి ప్రయత్నించి స్వల్ప తేడాతో అవకాశాన్ని కోల్పోవడం జరిగింది .అప్పటినుండి ఇప్పటివరకు ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాలని పట్టువదలని విక్రమార్కుడిలా నిరంతరము సాధన చేసి గతంలో కృష్ణాజిల్లా,అవనిగడ్డ ప్రగతి కోచింగ్ సెంటర్, తాజాగా కాకినాడ ఆదిత్య కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుని 2025 డీఎస్సీలో టీజీటీ, ఎస్జిటి, స్కూల్ అసిస్టెంట్, మూడు విభాగాల ఉపాధ్యాయ ఉద్యోగాలకు పరీక్ష రాయగా మూడింటిలోనూ అర్హత సాధించి ఉపాధ్యాయుడు కావాలి అనేటటువంటి తన కలను నెరవేర్చుకున్నాడు. స్కూల్ అసిస్టెంట్ గా హై స్కూల్ మ్యాథ్స్ టీచర్ గా చేరాలని నిర్ణయించుకున్నానని మణికంఠ చంద్రశేఖర్ తెలిపాడు. ఈ సందర్భంగా మణికంఠ చంద్రశేఖర్ తండ్రి ఉంగరాల ఆది విష్ణు సంతోషం వ్యక్తం చేశారు.

## బండ్లమ్మ ఆలయానికి 5 కే.వి ఇన్వర్టర్ బహూకరణ





**చందోలు (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** చందోలు గ్రామంలో గల శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయానికి నూజివీడు సీడ్స్ లిమిటెడ్ సంధులు వారి ద్వారా ఆలయానికి అవసరమైన 5౹2 కిలోవార్ట్స్ సామర్థ్యం గల ఎక్స్డ్ కంపెనీఇన్వర్టర్ మరియు4 బ్యాటరీలను ఆలయానికి బహుకరించినట్లుగా ఎన్ ఎస్ ఎన్ సంస్థ మేనేజ్ అండ్ డైరెక్టర్ కి కృతజ్ఞత తెలియజేసినట్లుగాఆలయ ఈవో జీ నరసింహమూర్తి తెలిపారు. ఆ సంస్థకు చెందిన మేనేజర్ వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల తమ సంస్థ అధినేత అయిన మండవ ప్రభాకర్ రావు ఆలయానికి విచ్చేసిన సందర్భంగా వర్షాకాలం లో కరెంటు పోవడం ద్వారా భక్తులకు తీవ్ర అసౌకర్యంగా ఉంటున్నదని ఈవో తెలిపిన వెంటనే ఆలయానికి ఉపయోగపడు విధంగా షుమారు 1,25,000 విలువైన ఇన్వెర్టర్లు బ్యాటరీలు ఆలయానికి అందజేయడం జరిగిందని తెలిపారు.



పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ స్టేట్ కోఆర్డినేటర్ మల్ల దిలీప్ కుమార్ పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ విశాఖపట్నం చైర్మన్ బంగారు భవాని శంకర్ ఆధ్వర్యంలో కోట నరవ గ్రామం పెందుర్తి మండలం 88 వ వార్డులో కమ్యూనిటీ హాల్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఆ సమస్యపై పెందుర్తి మండల ఎమ్మార్వో ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన వెంటనే స్పందించి త్వరలోనే సమ సమస్య పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో స్టేట్ ఈ సి మెంబర్ కొణతాల మీనా పాల్గొన్నారు.

**–విశాఖపట్నం,(పెందుర్తి),కలంకౌంటర్ :**

# మున్సిపల్ కార్మికులకు రూ. కోటి బీమా

**● సభలో 10 వైసీపీ కుట్రలను ఏకరువు పెట్టిన ముఖ్యమంత్రి**











(మొదటిపేజీ తరువాయి)

టన్నుల చెత్తతో రాష్ట్రాన్ని చెత్తమయం చేశారు. అక్టోబర్ 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో నూటికి నూరు శాతం చెత్తను తొలగిస్తాం. గ్రామాలు, పట్టణాలే కాదు.. మన ఆలోచనలూ స్వచ్ఛంగా ఉండాలి. మంచి మనసున్న వ్యక్తులు ఉండే తూర్పుగోదావరి జిల్లాలో కూడా గడిచిన ఐదేళ్లలో రౌడీయిజం చేశారు. చెత్త నుంచి సంపద సృష్టించే ఆలోచన చేస్తున్నాం. చెత్త నుంచి కంపోస్ట్ తయారు చేయడం, ప్లాస్టిక్ నియంత్రించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాం.' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**పెట్టుబడులు తెస్తుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారు..** వైసీపీ విష ప్రచారాలు, ఫేక్ రాజకీయాలు చేస్తోందని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీ రాజకీయాలు, తప్పుడు విధానాలే సిద్ధాంతంగా వైసీపీ పనిచేస్తోందని ధ్వజమెత్తారు. గడిచిన 10 ఏళ్లలో జరిగిన విష ప్రచారాలను, వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించారు. 'మేము ప్రజల కోసం మంచి పనులు చేస్తుంటే వైసీపీ విషం చిమ్ముతోంది. గత ఐదేళ్లలో రాష్ట్రంలో అరాచకాలు సృష్టించి మాపై విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధితో ముందుకెళ్తున్నాం. ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ... ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రయాణం చేస్తున్నాం. దేశ, విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకొస్తుంటే రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధికి అడుగడుగునా అడ్డంకి సృష్టిస్తున్నారు.' అని ధ్వజమెత్తారు. వైసీపీ చేసిన అత్యంత విష ప్రచారాలైన పది అంశాలను సీఎం వివరించారు. రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ పార్టీ ఉందో, వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరే అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**1. వివేకా హత్య కేసు...** 'బాబాయి హత్య అనేది దేశంలోనే క్రిమినల్ పాలిటిక్స్‌కు కేస్ స్టడీ... అవునా, కాదా? తప్పుడు ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందారా లేదా?' 2. కోడి కత్తి డ్రామా 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాడు కోడి కత్తి డ్రామా ఆడారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కేసు ఎటుపోయిందో మీరే చూశారు. దీన్ని మిస్టరీగా మార్చారు.' 3. గులకరాయి డ్రామా 'సీఎంగా ఉండి గులకరాయితో హత్యాయత్నం అంటూ కట్టు కట్టుకుని ఎన్నికల డ్రామా ఆడారు.' 4. డయాఫ్రమ్ వాల్ 'అసమర్థతో, నిర్లక్ష్యంతో, అహంకారంతో పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణమై... ఆ నెపాన్ని మాపైనే నెట్టారు.' 5. పింఛన్ల నిలిపివేత '2024 ఎన్నికల సమయంలో వాలంటీర్లతో పింఛన్లు ఇవ్వొద్దంటే ఏకంగా ఇంటికి వెళ్లి పింఛను ఇవ్వడమే ఆపేశారు. అక్కడికి రా.. ఇక్కడికి రా.. అంటూ వాళ్ల రాజకీయం కోసం వృద్ధులను ఎర్రటి ఎండలో తిప్పారు. 16 మంది వృద్ధుల ప్రాణాలు తీసి... దానికి చంద్రబాబు కారణం అని సొంత మీడియా ద్వారా ఊదర గొట్టారు.' 6. సింగయ్య మృతి '2024 ఎన్నికల తీర్పు తరువాతా వాళ్లు మారలేదు. పరామర్శల పేరుతో యాత్రలు చేస్తున్నారు. ఈ రాజకీయ ఉనికి యాత్రల కోసం అమానుషంగా తమ వెహికల్‌తో తొక్కించి సింగయ్య అనే కార్యకర్త ఉసురు తీశారు. వీడియో బయటపడే వరకు అసలు ఏం జరిగిందనే విషయాన్ని దాచిపెట్టారు. వీడియో బయటికి వచ్చాక.. సింగయ్య భార్యను ప్రలోభపెట్టి... అంబులెన్సులో చంపేశారని మన పైనే విమర్శలు చేయించారంటే వాళ్లు ఏ స్థాయి క్రిమినల్స్ అనేది అర్థం చేసుకోవాలి.' 7. వీడియో మార్ఫింగ్ 'జనం తన కోసం ఎగబడుతున్నట్టుగా బిల్డప్ ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. నెల్లూరు పర్యటనలో బంగారుపాళ్యం జనాన్ని చూపించి మిక్స్ చేసి చూపించారు.' 8. మునిగింది రాజధాని కాదు...వైసీపీ 'రాజధాని అమరావతిపై ఎప్పుడూ విషం కక్కే వైసీపీ... అమరావతి మునిగింది అంటూ తప్పుడు ప్రచారం చేస్తోంది. అమరావతిపై విషం చిమ్మాలనే ప్రయత్నంలో రాష్ట్ర బ్రాండ్ ను కూడా దెబ్బ తీస్తున్నారు. రాజధాని మునగలేదు... విష ప్రచారంలో వైసీపీ మునిగింది. రాజకీయంగాను పూర్తిగా మునిగిపోతుంది.' 9. పెట్టుబడులు వద్దంటూ లేఖలు 'తాము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో కంపెనీలను వెళ్లగొట్టిన వైసీపీ పాలకులు... ప్రతిపక్షంలోనూ కుట్రలు కంటిన్యూ చేస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రానివ్వకుండా సంస్థలకు లేఖలు రాస్తున్నారు.' 10. పింఛన్లపై తప్పుడు ప్రచారాలు 'ఇప్పుడు మళ్లీ పింఛన్లపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వాళ్ల హయాంలో వేలు, లక్షల మంది అనర్హులకు, పార్టీ కార్యకర్తలకు పింఛన్లు ఇచ్చారు. వీటిపై వెరిఫికేషన్ జరుగుతుంటే... 4 లక్షల పింఛన్లు తీసేశారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక్క పింఛను కూడా ఇప్పటికి తీయలేదు. అర్హులైన వారి ఏ ఒక్క పింఛను కూడా తీసేది లేదు. అనర్హులకు తప్పుడు పత్రాలతో పింఛన్లు ఇప్పించారు. అనర్హులకు ఫించన్లు ఇచ్చి.. అర్హులను వైసీపీ పక్కన పెట్టింది. కూటమి ప్రభుత్వం అలా చేయదు. అనర్హులను పక్కన పెడుతుంది.. అర్హులకు పింఛన్లు ఇస్తుంది.' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఏపీలో బొమ్మాళీ భూతం...** ఈ సందర్భంగా అరుంధతి సినిమా గుర్తుందా అంటూ ముఖ్యమంత్రి సభికులను అడిగారు. సభికుల నుంచి వదల బొమ్మాళీ అంటూ సమాధానం వచ్చింది. దీంతో మీరే ఆ విషయం చెప్పండంటూ ముఖ్యమంత్రి సభికులకే మైక్ ఇచ్చారు. వదల బొమ్మాళీ.. వదల అంటూ అరుంధతి సినిమాలో పశుపతి పాత్రధారి చెప్పిన డైలాగును సభికులు చెప్పడం ఆసక్తిని రేకెత్తించింది. అలాంటి భూతం మళ్లీ దుష్ప్రచారం చేస్తూ వస్తోందని.. ఆ భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని సీఎం చెప్పారు. పెళ్లి చేయాలంటే అటు ఏడు తరాలు.. ఇటు ఏడు తరాలు చూస్తాం.. ఏదైనా ఊరిలో పరిస్థితులు సరిగా లేకుంటే ఆ ఊరిలో ఉండేవారికి పిల్లను ఇచ్చేందుకు వెనుకాడతాం.. అలాగే ఓటు వేసేటప్పుడు కూడా మంచి, చెడు ఆలోచించి ఓటేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

**మనది విజన్ రాజకీయం...వైసీపీది క్రిమినల్ రాజకీయం..** ఈ క్రమంలో వైసీపీ తీరును ముఖ్యమంత్రి తీవ్రంగా ఎండగట్టారు. 'వైసీపీ చేసేవన్నీ నీచ రాజకీయాలే. మనది అభివృద్ధి రాజకీయం. వైసీపీది రాష్ట్రానికి అనర్థం రాజకీయం. మనది సంక్షేమ రాజకీయం... వాళ్లది సంక్షోభ రాజకీయం. మనది విజన్ రాజకీయం అయితే వైసీపీది క్రిమినల్ రాజకీయం. తప్పుడు పోస్టు సోషల్ మీడియాలో పెట్టడం, దాన్ని తీసుకుని సాక్షి, ఇతర బ్లూ మీడియా ప్రచారం చేయడమే వైసీపీ రాజకీయం. ఇలాంటి రాజకీయాలు, ఇలాంటి రాజకీయ పార్టీలు మనకు అవసరం లేదు. నా రాజకీయ జీవితంలో వైసీపీ లాంటి రాజకీయ పార్టీని చూడలేదు. దేశంలో ఏ రాజకీయ పార్టీకైనా సొంత టీవీ ఛానల్, పేపర్ ఉన్నాయా..? తప్పుడు వార్తలు వేయడానికి పేపర్, టీవీ పెట్టుకున్నారు. నేర చరిత్ర కలిగిన వారు రాజకీయాల్లోకి వచ్చి అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. మహిళలపై ఫేక్ ప్రచారం చేస్తున్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా రాకపోవడంతో బయట తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వైసీపీ విషవృక్షం లాంటి పార్టీ. నేరాలు, ఘోరాలు చేసి రాజకీయాల్లో మనుగడ సాధించలేరని వారు గుర్తుంచుకోవాలి. ఒకప్పుడు రాష్ట్రంలో నక్సలిజంపై పోరాడాను, సీమలో ఫ్యాక్షన్ మాట వినపడకుండా చేశారు. నా దగ్గర వారి ఆటలు సాగనివ్వను' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**దోమలపై దండయాత్ర అంటే ఎగతాళి చేశారు..** వర్షాలకు సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉందని ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే దోమలు పెరుగుతాయని సీఎం చెప్పారు. డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా ముప్పు తలెత్తుతోందని అన్నారు. 'లక్షల రూపాయిలు వైద్యానికి ఖర్చు చేయాల్సి వస్తోంది. నేను 2014-19లో దోమలపై యుద్ధం అంటే నన్ను ఎగతాళి చేశారు. కానీ గత ప్రభుత్వం ప్రజారోగ్యంపై తీవ్ర నిర్లక్ష్యం వహించింది. కనీసం బ్లీచింగ్ కూడా చల్లలేదు. అప్పులు చేసి సంక్షేమం ఇస్తే దీర్ఘకాల ప్రయోజనాలు ఉండవు. సంపద సృష్టితోనే సంక్షేమం సాధ్యమవుతుంది. సాధ్యమా అని అనుకున్న సూపర్ సిక్స్ హామీలు సాధ్యం చేసి చూపించాం. అర్హులందరికీ సంక్షేమం అందిస్తున్నాం. బీజేపీ, జనసేనతో కలిసి ఓవైపు రాష్ట్ర పునర్నిర్మాణం, మరోవైపు అభివృద్ధి, సంక్షేమ పథంలో నడిపిస్తున్నాం. ఆగస్టు 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశాం. ప్రతి నెలా 63 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. ఆగస్టు 2వ అన్నదాత సుఖీభవకు శ్రీకారం చుట్టి మొదట విడతగా రూ.7,000 ఖాతాల్లో వేశాం. ఈ నెల 7వ తేదీన నేతన్నలకు అండగా నిలిచేలా... మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. త్వరలో నేతన్న భరోసా పేరుతో ఒక్కో చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25 వేలు ఇస్తామని ప్రకటించాం. నాయీ బ్రాహ్మణలకు లబ్ధి చేకూరేలా... సెలూన్లకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ప్రారంభించాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**స్త్రీ శక్తి సూపర్ హిట్..** ఆగస్టు 15న స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టామని, ఉచిత బస్సు అంటే కొందరు ఎగతాళి చేశారని ముఖ్యమంత్రి అన్నారు. అయినప్పటికీ ఆచరణలో చేసి చూపించామని తెలిపారు. 'ఇప్పటివరకూ కోటి మంది మహిళలు ఉచిత బస్సు ద్వారా ప్రయాణం చేశారు. 19వ తేదీన నాకెంతో ఇష్టమైన పీ4ను క్షేత్ర స్థాయిలో అమలును ప్రారంభించాం. 21వ తేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించాం. పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. రాష్ట్రంలో పేదరికం అనే మాట వినపడకూడదని పని చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి..** పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప తన నియోజకవర్గం కోసం ఏది అడిగినా కాదనకుండా చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇంకా చెప్పాలంటే అడిగిన దానికంటే ఎక్కువే చేస్తానని అన్నారు. 'పెద్దాపురం, సామర్లకోటలో ఇంటింటికీ కుళాయి కోసం రూ. 75 కోట్లు వ్యయం అవుతుందని చెప్పారు. అమృత పథకం కింద నిధులు మంజూరు చేసి రెండేళ్లలో పూర్తి చేస్తాం. పెద్దాపురంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణంతో పాటు డిగ్రీ కాలేజీ కూడా ఏర్పాటు చేస్తాం. పెద్దాపురంలో 15 మెగావాట్ల సామర్థ్యంతో రూ. 330 కోట్లతో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. దీన్ని 18 నెలల్లో పూర్తి చేస్తాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, కాకినాడ ఎంపీ ఉదయ్, స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప సహా జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ పట్టాభి, మున్సిపల్ శాఖ, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణం: జగన్

**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ఆదాయం తగ్గిపోయి అప్పులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆయన ఆరోపించారు. అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణమని ఆయన ఆరోపించారు. కాగ్ లెక్కల ఆధారంగా రాష్ట్ర ఆర్థిక దుస్థితిని వివరిస్తూ, టీడీపీ కూటమి ప్రభుత్వం కేవలం 14 నెలల కాలంలోనే రూ.1,86,361 కోట్ల అప్పు చేసిందని జగన్ పేర్కొన్నారు.

## డిజె సౌండ్ వద్దు సన్నాయి మేళం ముద్దు



**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** గణేష్ ఉత్సవాల్లో నానాటికి పెరుగుతున్న శబ్ద కాలుష్యాన్ని నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉందని సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆయన మండప నిర్వాహకులను ఒక బహిరంగ ప్రకటనలో కోరారు. కొంత మంది మండప నిర్వాహకులు ఆచరిస్తున్న విధానాలు, ఆధునిక పద్ధతులు సాంప్రదాయ విలువల నుండి వైదొలిగి పర్యావరణ హానికి దోహదం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డిజె సౌండ్ సిస్టమ్స్ అధికంగా ఉపయోగించడం వల్ల శాంతికి విఘాతం కలగడమే కాకుండా వృద్ధులు మరియ పిల్లలు తీవ్ర ఆరోగ్య సమస్యలకు గురౌతున్నారని తెలిపారు. కరోనా ప్రభావం వల్ల ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. డిజె సౌండ్ సిస్టం బదులు సాధారణ మైకులు వినియోగించాలని, పెద్దపెద్ద విగ్రహాలకు బదులుగా మట్టితో చేసిన విగ్రహాలు వినియోగించాలని, ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. పండుగ యొక్క సాంస్కృతిక మరియు మతపరమైన ప్రాముఖ్యతను గౌరవిస్తు, పర్యావరణ అనుకూలమైన మరియు సామాజిక బాధ్యతతో జరుపుకునేలా చూడాలని నిర్వాహకులకు విజ్ఞప్తి చేసారు. ఈ విషయం పై సంబందిత ఆదికారులు దృష్టి సారించాలని కోరారు. రాత్రి 10 గంటల తరువాత ఎటువంటి మైక్ లకు అనుమతి ఇవ్వరాదని కోరారు.

## ఆంధ్ర కేసరి టంగుటూరి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం - జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్





**ఒంగోలు,కలంకౌంటర్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి బిరుదాంకితుడు స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు 154 వ జయంతిని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ గారు కార్యాలయంలో జిల్లా ఎస్పీ , పోలీస్ అధికారులు శ్రీ ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన అర్పించి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రకాశం పంతులు జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 1872 ఆగష్టు 23 న ప్రకాశంజిల్లా, నాగులుప్పలపాడు మండలం, వినోదరాయుని పాలెము గ్రామంలో సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారని, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడినప్పటికీ, పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించారు. లండన్ లో బారిష్టర్ పాసై ప్రముఖ న్యాయవాదిగా సేవలందించారని, కేవలం ఒక న్యాయవాదిగా మాత్రమే కాకుండా, మద్రాస్ లో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో బ్రిటీషర్ల తుపాకీకెదురుగా గుండె చూపించి ఆంధ్రకేసరిగా చిరస్థాయిగా నిలిచారని, నిబద్ధత, ధైర్యం, సమైక్యతకు నిదర్శనంగా బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడి స్వతంత్ర పోరాటంలో చురుకైన పాత్ర పోషించారని, ఈ సంఘటన కేవలం ప్రకాశం వ్యక్తిగత ధైర్యానికే కాకుండా, భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి కూడా ఒక గొప్ప చిహ్నంగా నిలిచిపోయింది. ప్రకాశం పంతులు జీవితం కేవలం స్వాతంత్ర్య పోరాటానికే పరిమితం కాలేదని, ఆంధ్ర రాజకీయాలలో వెలుగొందిన వ్యక్తులలో ప్రముఖుడని, ప్రత్యేకంగా రాష్ట్ర సాధనలో నిర్ణయక పాత్ర పోషించాడని, 1953 అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా ప్రజాసేవకుడయ్యారని, ఆయన జాతికి చేసిన సేవలను గుర్తుగా 1972 డిసెంబర్ 5న ఒంగోలు జిల్లా పేరును ప్రకాశం జిల్లాగా మార్చారని, అలాంటి మహనీయులైన ప్రకాశం పంతులు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ కె. శ్రీనివాసరావు , ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పీసీఆర్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా జరిగిన 79 వ అమావాస్య హెూమం





**షేక్ చందోలు (బాపట్ల జిల్లా),కలంకౌంటర్** : చందోలు గ్రామంలో శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయంలో ప్రతినెలా జరుగు అమావాస్య దివ్య హెూమ కార్యక్రమాలు శ్రావణమాసం ఆఖరి శుక్రవారం రోజున 79 వ హెూమ కార్యక్రమాలు అత్యంత వైభవముగా జరుపబడినాయి. ఈ సందర్భంగా అమ్మవారికి శ్రావణ స్కంద మాతగా ప్రత్యేక అలంకరణ జరుపబడినవని తెనాలికి చెందిన వేద పండితులు ఈ హెూమ కార్యక్రమాలను జరిపించామని ఈ సందర్భంగా తెనాలికి చెందిన డాక్టర్ రంగిశెట్టి రమేష్ కుమార్ శ్రీ అమ్మవారు మీద భక్తిశ్రద్ధలతో"ఉయ్యాల పాట"రచించి స్వరకల్పన చేసి సొంత ఖర్చులతో రికార్డు చేయించి పూర్ణాహుతి సందర్భంగా సందర్భంగా ప్రముఖ న్యాయవాది విన్నకోట సత్య ప్రసాదు, బాపట్ల ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దేశిరాజు చంద్రశేఖర ప్రసాదు లచే ఆవిష్కరింప బడినదని రచయితకు గంగాశ్రీ వంటి అనేక బిరుదులు లభించినవని ఇంతకుముందు వారు మూడు భక్తి గీతాలు అందించారని ఇది నాలుగవదని ఆలయ తరపున ప్రత్యేక జ్ఞాపికతో రమేష్ కుమార్ ను సత్కరించామని దేవస్థానం ఈవో శ్రీ జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆంధ్రకేసరి ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి - డాక్టర్ విజయ్ శ్రీనివాస్




**కందుకూరు,కలంకౌంటర్** : ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులుని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్ అన్నారు. ఆంధ్ర కేసిరెడ్డి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి సందర్భంగా కోవూరు రోడ్డు నందు ఉన్న ప్రకాశం పంతులు విగ్రహం వద్ద ఆంధ్ర కేసరి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ విజయ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పేరును తన తండ్రి గారైన డాక్టర్ కంచర్ల రామయ్య తమ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలని పేరు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ విగ్రహం వద్ద జరిగే ప్రతీ కార్యక్రమానికి తన తండ్రి పాల్గొనేవారిని అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నానని అన్నారు. ప్రకాశం పంతులు యొక్క ధైర్యాన్ని, సేవా గుణాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కందుకూరిని మరల త్వరలో ప్రకాశం జిల్లాలో కలపాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారని త్వరలోనే అదే జరుగుతుందని, ఇది అందరికీ సంతోషకరమైన విషయం అని అన్నారు. ఇలాంటి గొప్ప వారి ఆదర్శవంతమైన జీవితం నేటి విద్యార్థులకు ప్రతి ఒక్కరూ తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ దామెరా హిమ వంశి, డీఎస్పీ సిహెచ్ వి బాలసుబ్రమణ్యం, పట్టణ టిడిపి అధ్యక్షులు ధామల్లేశ్వరరావు, ఆంధ్ర కేసరి సేవా సమితి ప్రెసిడెంట్ మంచిరాజు మురళీమోహన్, సమితి సభ్యులు, పట్టణ టిడిపి నాయకులు, బిజెపి నాయకులు, ఆంధ్రకేసరి అభిమానులు పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర - స్వర్ణ ఆంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
- స్వచ్ఛాంధ్ర స్ఫూర్తితో స్వచ్ఛ తిరుపతి సాధిద్దాం.
- కమిషనర్ ఎన్.మౌర్య, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి







**తిరుపతి,కలంకౌంటర్** : స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర లో ప్రజలందరూ భాగస్వాములు కావాలనీ, స్వచ్ఛాంధ్ర స్ఫూర్తితో స్వచ్ఛ తిరుపతి సాధనకు ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బాబు జగజ్జీవన్ రామ్ పార్కు నందు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాబు జగజ్జీవన్ రామ్ పార్కు లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, రాష్ట్ర హస్తకళల శాఖ చైర్మన్ డాక్టర్ హరి ప్రసాద్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, ఏపీ అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ వూకా విజయకుమార్, కార్పొరేటర్లు నరసింహ ఆచారి అధికారులు పాల్గొని మొక్కలు నాటి, పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం రామానాయుడు స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వడంపై ప్రజలకు, చేతులు కడుక్కోవడం వలన కలిగే ప్రయోజనాలు, జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతకు విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చేతులను శుభ్రంగా కడుక్కోవడం అలవాటుగా మార్చుకోవాలని ఆయన కోరారు. వర్షపు నీరు నిల్వతో దోమలు పెరిగి చికున్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వ్యాప్తి చెందుతాయని ఆయన చెప్పారు. కాబట్టి వర్షపు నీరు ఇంటి పరిసరాల్లో నిల్వ ఉండకుండా చూడాలని ఆయన కోరారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డ్రైయిన్ లలో సిల్ట్ తీసే కార్యక్రమం క్రమం తప్పకుండా మున్సిపల్ సిబ్బంది చూస్తుందని ఆయన తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం ఒక నినాదంతో స్వచాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ నెల మాన్సూన్ హైజెనీ నినాదంతో ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. వర్షాలు రాక ముందే నగరంలోని కాలువల్లో చెత్త తొలగించడం, ఇంటింటి చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత, జబ్బులు రాకుండా చేతులు కడుక్కోవడం, చెత్త కుప్పల తొలగింపు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత తమ బాధ్యతగా ముందుకు సాగితే నగరం శుభ్రంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులు ప్రతి చేతులు శుభ్రం చేసుకోవడం వలన అంటువ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చునని అన్నారు. తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా, సమాజం పట్ల మనం చూపించే బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛంద కార్యక్రమాలు విజయవంతం కావడానికి ప్రజల సహకారం ఎంతో అవసరం అని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తిరుపతి అభివృద్ధిలో పరిశుభ్రత కీలక పాత్ర పోషిస్తుందనీ జాతీయస్థాయిలో తిరుపతి స్వచ్ఛత కార్యక్రమంలో అవార్డు పొందిందని గుర్తు చేశారు, తుడా పరిధిలో ముమ్మందు మరిన్ని పారిశుధ్య ప్రణాళికలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు, ప్రజాప్రతినిధులతో కమిషనర్ స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక అధికారులు, ప్రజా ప్రతినిధులు విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్న ప్రసాద భోజనాల పంపిణీ




**కారంపూడి (పల్నాడు జిల్లా),కలంకౌంటర్** : పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజ నేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం 300 మందికి అన్నప్రసాద భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది. 200 మందికి అన్న ప్రసాద భోజనాలు లకు సహకరించిన దాత వేముల లింగయ్య ధర్మపత్ని పద్మ (ఎంపీటీసీ) కుమారులు కళ్యాణ్, సుధీర్, కుమార్తె స్రవంతి , కుటుంబ సభ్యులు, లక్ష్మీపురం వాస్తవ్యులు మారం వెంకట కోటేశ్వరరావు ధర్మపత్ని సీత, వాసవి జాగృతి వారిచే గుప్పెడు బియ్యం కి సహకరించిన ఆర్యవైశ్య మహిళలు, వీరందరూ అన్న ప్రసాద భోజనాలు కు సహకరించారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ ఫౌండర్: భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, బచ్చు నాగమణి, పల్లా పద్మ, భాను తేజ, సముద్రాల పద్మ, చింతల శారద, చింతా సుశీల, ఊటుకూరి వాణి, భవనారి అనంతలక్ష్మి, మిరియాల వసంత లక్ష్మి, ఊటుకూరి వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.




తిరువూరు డివిజన్ స్థాయి పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం లో మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా డీ వై ఈ వో సుబ్బారావు.
–తిరువూరు,కలంకౌంటర్ :

# టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికీ స్ఫూర్తి- సబ్ కలెక్టర్ హిమవంశి




**కందుకూరు, కలంకౌంటర్** : ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమ వంశి అన్నారు. ఆంధ్ర కేసరి 154 వ జయంతి సందర్భంగా కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డు నందు ఉన్న శ్రీ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు కాంస్య విగ్రహం వద్ద ఆంధ్ర కేసరి సేవాసమితి వారి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి పాల్గొని ఆంధ్రకేసరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర కేసరి సేవా సమితి అధ్యక్షులు మంచి రాజు మురళీమోహన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి టంగుటూరు ప్రకాశం పంతులు జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాంటి మహనీయుల త్యాగాన్ని ఎన్నటికీ మరిచిపోకూడదని, వారి ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని అప్పుడే వారికి ఘనమైన నివాళు లర్పించిన వారమవుతామని అన్నారు. డీఎస్పీ సిహెచ్ వి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆంధ్ర కేసరి ధైర్యాన్ని, వారు దేశానికి చేసిన సేవను ప్రతి ఒక్కరూ గుర్తించుకొని వారి స్మరించుకోవడం మన కర్తవ్యం అని అన్నారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి మన రాష్ట్రానికి ఎన్నో మంచి పనులు చేశారని, వారు దేశం కోసం, రాష్ట్రం కోసం చేసిన సేవలు మరువ లేవని అన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర కేసరి బ్రిటిష్ వారి తుపాకికి ఎదురొడ్డిన మహా ధైర్యశాలి అని, వారు చూపిన బాటలో మనమందరం నడవాలని అన్నారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు మాట్లాడుతూ ఆంధ్ర కేసరి సేవా సమితి ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని, సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. స్థానిక అన్న క్యాంటీన్లో మూడు పూట్ల పేదలకు ఉచితంగా ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్పగుంట సుబ్రహ్మణ్యం, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఐవీ నాగరాజారావు, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఆర్.వి, నారాయణం రాధాకృష్ణమాచార్యులు, చలంచర్ల రమణమూర్తి,పిన్నం రాజు ప్రభాకర్, బ్రహ్మానందం, న్యాయవాది జగదీష్, బిజెపి పట్టణ అధ్యక్షులు మన్నేపల్లి ప్రసాదరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్లమూడి సురేష్, బెజవాడ ప్రసాద్, చిలకపాటి మధు,పోకూరి రాంబాబు, షేక్ రఫీ, మురారి శెట్టి సుధీర్ కుమార్, ఇస్కాల మధు, కోటా కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలి




**మోపిదేవి,కలంకౌంటర్** : వినాయక చవితి పర్వదినం సజావుగా, సక్రమంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని మోపిదేవి ఎస్సై యెలుగుబంటి వీర వెంకట సత్యనారాయణ అన్నారు. మోపిదేవి పోలీస్ స్టేషన్ లో శనివారం ఉదయం ఎస్సై మాట్లాడారు. వినాయక చవితి సందర్భంగా పందిళ్లు ఏర్పాటు చేసుకునే కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా ఎస్సై పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొమ్మిది రోజుల పాటు పండుగను ఆహ్లాదకర వాతావరణంలో అల్లర్లు, గొడవలు లేకుండా ప్రశాం తంగా జరుపుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసుకునే పందిళ్ళ నిర్వాహకులకు ప్రభుత్వం వెబ్ సైట్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గణేష్ ఉత్సవ్ డాట్ నెట్ వెబ్ సైట్ లో కమిటీ సభ్యులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వెబ్ సైట్ లో అడిగిన విధంగా కమిటీ సభ్యుల వివరాలు పొందుపరచాలన్నారు. ఆన్లైన్ లో అర్జీ పోలీసులకు వచ్చిన తరువాత అర్జీని పరిశీలించిన పిమ్మట స్థల పరిశీలన చేస్తామన్నారు. విగ్రహ ఏర్పాటు విషయంలో కమిటీ సభ్యులు పలు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇద్దరు వాలంటీర్లు విగ్రహం వద్ద ఉండాలన్నారు. వినాయక పందిరి ఏర్పాటు చేసుకునే స్థలం ప్రభుత్వ స్థలం అయితే పంచాయతీ కార్యదర్శి చేత అలాగే ప్రైవేటు స్థలం అయితే స్థల యజమాని పర్మిషన్ తీసుకోవాలన్నారు. ఊరేగింపు జరిగేటప్పుడు డీజేలు పెట్టకుండా, బాణసంచా కాల్చకుండా తీసుకువెళ్లాలన్నారు. నిమజ్జనం రూట్ అలాగే నిమజ్జన ప్రదేశం పోలీసులకు ముందుగానే తెలియపరిస్తే, బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. సజావుగా, సక్రమంగా, భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పర్వదినం జరుపుకోవాలని ఆకాంక్షించారు. మండల ప్రజలకు ఎస్ఐ సత్యనారాయణ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో డ్రోన్ శిక్షణా శిబిరం విజయవంతం



**కందుకూరు,కలంకౌంటర్** : ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "స్మార్ట్ డ్రోన్ అభివృద్ధి %-% వస్తు అంతర్జాలం, కృత్రిమ మేధస్సుతో" అనే ఆరు రోజుల శిక్షణా శిబిరం శనివారం విజయవంతంగా ముగిసింది. ఆగస్టు 18న ప్రారంభమైన ఈ శిబిరంలో మూడవ సంవత్సరం విద్యార్థులు విస్తృతంగా పాల్గొన్నారు. అట్రైన్ స్మార్ట్, ఎపిట్ పరిశోధన ప్రయోగశాలలు, హైదరాబాద్ భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ శిక్షణలో నిపుణులు కే. ప్రశాంత్, డి. విలియమ్, యం.డి మహమ్మద్ అబ్దుల్ బొహద్దిన్, విద్యార్థులకు డ్రోన్ రూపకల్పన, వస్తు అంతర్జాలం అన్వయాలు, కృత్రిమ మేధస్సు వినియోగంపై ప్రత్యక్ష ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇచ్చారు. కళాశాల ప్రతినిధి డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ –"పుస్తకాల జ్ఞానంతో పాటు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు ఆచరణాత్మక అవగాహన కల్పించడం మా లక్ష్యం. భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలకు కృత్రిమ మేధస్సు, డ్రోన్ టెక్నాలజీ, వస్తు అంతర్జాలం కీలకం. అందుకే మా కళాశాల తరచూ వినూత్న శిక్షణా కార్యక్రమాలను చేపడుతోంది. ఈ శిక్షణ విద్యార్థుల్లో కొత్త ఆవిష్కరణలకు మార్గం చూపుతుంది" అని అన్నారు. ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవికుమార్ మాట్లాడుతూ – "డ్రోన్ సాంకేతికత వ్యవసాయం, వైద్య సేవలు, రక్షణ, సర్వే రంగాలలో విస్తృతంగా ఉపయోగపడుతోంది అన్నారు. ఈ కార్యక్రమం లో విభాగాధిపతి డా. జి. సురేష్ వర్క్ షాపు కోఆర్డినేటర్ మస్తాన్ వలి, విభాగ అధ్యాపకులు డా. హనుమంత్ రావు, రామ కోటేశ్వర రావు, శ్రీకాంత్, సోమినేని మాధవ, తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు గుర్తింపు






**బద్వేలు (కడప జిల్లా),కలంకౌంటర్ :** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం మధ్యతరగతి కుటుంబానికించేందిన సి వెంకట సుబ్బయ్య మీడియా రంగంలో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలను చేసి ఇప్పటికీ 20 సార్లు రక్తదానం చేశారు., కరోనా సమయంలో నిత్యవసర సరుకులను, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం, ఎంతోమంది పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ, చెట్లు నాటే కార్యక్రమాలు నిర్వహించారు. సేవలకు గుర్తింపుగా బెంగళూరులో సోముల్ రాజు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో భారత సేవారత్న, అబ్దుల్ కలాం సేవారత్న , హైదరాబాదులోని మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నంది అవార్డు,మహాత్మా గాంధీ సేవ రత్న, జె విఎస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవార్డు పొందారు. తన శైలిలో గత 13 సంవత్సరాల నుండి మీడియా రంగంలో సేవలందిస్తున్నారు.

## పోతేపల్లి గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్వచ్ఛత సాధన ద్వారా స్వర్ణాంధ్ర సాధించవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయమని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం మచిలీపట్నం మండలంలోని పోతేపల్లి గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో పరిశుభ్రత అనే ఇతివృత్తంతో జరిగిన అవగాహన కార్యక్రమంలో మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో కలసి పాల్గొని గ్రామంలోని మురికి కాలవల్లో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేశారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ ఆంజనేయస్వామి గుడి సమీపంలో ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారులు అందరూ కలిసి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గతంలో 1994 నుండి 2004 వరకు పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యమ స్ఫూర్తితో చేపట్టి పారిశుధ్య కార్యక్రమాలను, పచ్చదనం పెంచే కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేశారన్నారు. అంతకుమునుపు సరైన మరుగుదొడ్లు లేక రహదారుల పక్కనే బహిరంగ మలవిసర్జన చేసేవారన్నారు. దేశం మొత్తం మీద ఏ గ్రామంలోనూ మరుగుదొడ్లు లేవన్నారు. నేడు మరుగుదొడ్లు లేని ఇల్లు లేదంటే ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.ఇదివరకు ఎక్కడ చూసినా సిమెంటు రహదారులే కనపడుతుందేవని, చాలావరకు చెట్లు తగ్గిపోయాయని దాంతో భూగర్భ జలాలు తగ్గిపోయి ఉష్ణోగ్రతలు పెరిగాయన్నారు. ఆ సమయంలో తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడంతో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయన్నారు. చెట్లు నాటడం వలన అందరికీ ఆక్సిజన్ లభించడమే కాకుండా ఉష్ణోగ్రతలు తగ్గుతాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గత సంవత్సరం అక్టోబరు 2 వ తేదీన గాంధీ జయంతి సందర్భంగా నగరంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. నగరంలోని జాతీయ కళాశాల సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ వలన విపరీతమైన దుర్గంధం వస్తు చాలా మంది ప్రజలు అనారోగ్యం పాలయ్యారన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ఆ డంపింగ్ యార్డ్ లో ఇప్పటివరకు దాదాపు 75 శాతం శుభ్రం చేశామన్నారు. ఇంకా 25 శాతం వచ్చే అక్టోబర్ గాంధీ జయంతి నాటికి శుభ్రం చేసి అక్కడ ఒక పార్కును అభివృద్ధి చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో మూసివేసిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పునరుద్ధరిస్తామన్నారు. నగరపాలక సంస్థకు 2 కోట్ల రూపాయల వ్యయంతో 2 కాంప్యాక్టర్లను కొనుగోలు చేశామని, వాటితో రోజుకు 90 టన్నుల చెత్తను తొలగించే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఒక్కో బండిలో 30 టన్నుల చెత్తను గుంటూరు, విజయవాడ పవర్ ప్లాంట్లకు తరలిస్తున్నామన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం సమీపంలో 13 ఎకరాల స్థలము గుర్తించి పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. వర్షాకాలంలో జ్వరాలు విపరీతంగా ఉన్నాయని, డెంగ్యూ మలేరియా వంటి జ్వరాలు రాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు మన ఇంటిలో గాని, మన పరిసర ప్రాంతాల్లో గాని నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాగ్రత్తలు పాటించకపోతే దగ్గు, జలుబు వంటి కాలానుగుణ వ్యాధులు వ్యాధులు వస్తాయన్నారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను తప్పనిసరిగా పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రైల్వే ట్రాక్ వద్ద మురుగునీటి సమస్య ఉందని దాన్ని పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకొని రాగా వెంటనే మంత్రి స్పందిస్తూ ఈ విషయమై రైల్వే డిఆర్ఎం తో కూడా మాట్లాడామని పరిష్కార దిశగా ప్రయత్నిస్తున్నామని, ఇందుకోసం 3 కోట్ల రూపాయల అంచనాలు రూపొందించామని త్వరలో కార్యరూపం దాలుస్తుందన్నారు. పాఠశాలకు కావలసిన స్థలం కూడా కేటాయించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఆంధ్రకేసరి జయంతి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నేతాజీ మిత్రమండలి ఆద్వర్యంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం స్థానిక గొడుగుపేట కూనపరెడ్డి ట్రస్ట్ లో ఘనంగా జరిపారు. వక్తలు మాట్లాడుతూ చిన్న తనంలో తండ్రిని గతించగా తల్లి కష్టపడి చదివించింది. లాయర్ గా ఆరోజు ల్లో లక్షలు ఆదాయాన్ని వదులుకొని దేశ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. ముఖ్యంగా సైమన్ కమిషన్ గోబ్యాక్ వ్యతిరేక ప్రదర్శనలో మద్రాసు లో బ్రిటిష్ పోలీసుల కాల్పులకు ఎదురొడ్డి నిలిచి దమ్ముంటే కాల్చండిరా అన్న టంగుటూరి ప్రకాశం గర్జనకు, పోలీసులు తోక ముడిచారు. మద్రాసు రాష్ట్రంతో ఉన్నప్పుడు,ఆంధ్రప్రదేశ్ గా ఏర్పడినప్పుడు ప్రథమ ముఖ్యమంత్రి గా రాష్టానికి అపారమైన సేవలు అందించారు. ఈకార్యక్రమంలో లింగం మోజెష్, సూరి శెట్టి హరికృష్ణ, వన్నెంరెడ్డి చిన్న, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, కొండా ప్రసాద్ రావు, చలమలశెట్టి మల్లేశ్వరరావు, జీఎస్ ఆర్ మూర్తి ,మోపర్తి సుబ్రహ్మణ్యం, జుజ్జురి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ పోస్టులు సాధించిన రావివారిపాలెం మహిళలు

● వీఆర్ఏ నుండి టీచరుగా... ● ప్రైవేటు టీచర్ నుండి ప్రభుత్వ టీచరుగా....




**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మోపిదేవి శివారు రావారిపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు టీచర్ పోస్టులు సాధించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీ ని ప్రకటించింది. ఈ మెగా డీఎస్సీ లో భాగంగా నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణులు సాధించగా, మెరిట్ లిస్టును గత రాత్రి ప్రభుత్వ అధికారులు రిలీజ్ చేశారు. కాగా మోపిదేవి గ్రామపంచాయతీ శివారు రావివారిపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలకు టీచర్ పోస్టులు వచ్చాయి. కూటమి ప్రభుత్వం రాత్రి రిలీజ్ చేసిన డీఎస్సీ మెరిట్ లిస్ట్ లో టీచర్ పోస్టులు పోలిమెట్ల స్వయంప్రభ మరియు మేక అశ్లేషలు సాధించారు. ఎస్ ఏ – సోషల్ లో 20 ర్యాంకు సాధించింది. 76.94 మార్కులతో ఓపెన్ క్యాటగిరిలో స్వయంప్రభ టీచరు పోస్ట్ సాధించింది. పోలిమెట్ల స్వయంప్రభ ప్రస్తుతం రెవెన్యూ డిపార్ట్మెంట్లో వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తుంది. మోపిదేవి తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తూ టీచర్ జాబ్ సాధించింది. అలాగే మేక ఆశ్లేష స్కూల్ అసిస్టెంట్ లో ఓపెన్ క్యాటగిరిలో 11 ర్యాంకు సాధించింది. రావి వారిపాలెం గ్రామానికి చెందిన రావి సతీష్ భార్య మేక ఆశ్లేష మోపిదేవి లో ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తుంది. డీఎస్సీ లో మెరిట్ లిస్టులో 11వ ర్యాంకు సాధించి స్కూల్ అసిస్టెంట్ టీచర్ పోస్ట్ సాధించింది. ఈ సందర్భంగా గ్రామస్తులు బంధువులు స్నేహితులు మేక ఆశ్లేషను అభినందించారు. అలాగే రావి వారి పాలెం గ్రామానికి చెందిన మోపిదేవి సుబ్రహ్మణ్యం భార్య పోలిమెట్ల స్వయంప్రభ వీఆర్ఏగా విధులు నిర్వహిస్తూ టీచర్ జాబ్ సాధించింది. స్వయం ప్రభను కూడా గ్రామస్తులు కుటుంబ సభ్యులు స్నేహితులు అభినందించారు.

## వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి- సీఐ అన్వర్ భాష



**కందుకూరు,కలంకౌంటర్ :** వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మండపాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కందుకూరు సిఐ అన్వర్ భాష సూచించారు. శనివారం సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలు వద్ద ఏర్పాటు చేసి డీజే కు అనుమతులు తప్పనిసరిని, ఏర్పాటు చేసే డీజీలకు ఎటువంటి రుసుము ఉండదని తెలిపారు. వినాయకుని నిమజ్జనం ఊరేగింపు, నిమజ్జనం ఎక్కడ చేసేది తమకు తెలిపితే తగు భద్రతను కల్పిస్తామని అన్నారు. వినాయకుని మండపాలు వద్ద ఫైర్ ఆక్సిడెంట్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా మండపం వద్ద కమిటీ వారు తప్పనిసరిగా రాత్రిపూట బస్సు చేయాలని అన్నారు. ఈ నియమ నిబంధనలు పాటిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణ మధ్య వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవాలని, సర్కిల్ ప్రజలకు ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు సిఐ అన్వర్ భాష తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై పి శివ నాగరాజు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఆవిష్కరణ



**మంగళగిరి,కలంకౌంటర్ :** మంగళగిరి లో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో కలం కౌంటర్ దినపత్రిక వినాయక చవితి వ్రత కల్పం బుక్స్ ఆవిష్కరించిన ప్రముఖ పారిశ్రామిక వేత్త దేవత భగవన్నారాయణ,ఆలయ ఈ వో సునీల్ కుమార్,గంగా భ్రమరాంబ దేవస్థానం ఈ వో ఎన్ గోపీ.

## వినాయక చవితి వ్రత కల్పం బుక్ ఆవిష్కరించిన ఎం ఎల్ ఏ



**సత్తెనపల్లి,కలంకౌంటర్ :** ఎం ఎల్ ఏ కన్నా లక్ష్మీ నారాయణ కలంకౌంటర్ దినపత్రిక వినాయక చవితి వ్రత కల్పం బుక్స్ ఆవిష్కరించారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com